
# ప్రతి ఇంటికీ సంక్షేమం

- పార్టీలకతీతంగా తెలంగాణలో అభివృద్ధి
- కుట్రదారులను నమ్మితే నష్టపోతాం
- రైతుబంధు ఆపాలని ఈసీకి కాంగ్రెస్ ఫిర్యాదు
- ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి
- ఎక్సైజ్, క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్




గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



మంత్రిని సన్మానిస్తున్న పద్మశాలీ సంఘం నాయకులు

మహబూబ్‌నగర్ టౌన్, అక్టోబర్ 29 : పార్టీలకు అతీతంగా రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ ఏదో ఒక రకంగా సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందాయని, అభివృద్ధిని చూసి ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని ఎక్సైజ్, క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఒకటోవార్డు తిమ్మాసానిపల్లి, బీసీ కాలనీ, 17వ వార్డు పరిధిలోని దొడ్డలోనిపల్లి, సత్యమన్నకాలనీలో మంత్రి తన కూతురు శ్రీహితతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తిమ్మసానిపల్లి ఆంజనేయస్వా మి ఆలయంలో ప్రత్యేక పూ జలు నిర్వహించారు. మం త్రి శ్రీనివాస్‌గౌడ్‌కు వార్డులో ప్రజలు ఘన స్వాగతం పలికారు. వీధుల్లో పాదయాత్ర లో జనం పెద్దఎత్తున మంత్రి తో కలిసి నడిచారు. తిమ్మసానిపల్లిలో మంత్రి మాట్లాడారు. రైతుబంధు పథకాన్ని ఆపాలని కాంగ్రెస్ నాయకులు ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేసి అడ్డుకున్నారని తెలిపారు. కేవలం అభివృద్ధిని అడ్డుకోవడమే వారి లక్ష్యమని, ఇలాంటి వారికి అధికారం అప్పగిస్తే రాష్ట్రాన్ని అమ్ముకొని ప్రజలను అదోగతి పాలు చేస్తారని మండిపడ్డారు. మన పక్క రాష్ట్రమైన కర్ణాటకలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం చేతగాక చేతులెత్తేశారని, కనీసం 5గంటలు కరెంటు ఇవ్వకపోవడంతో రైతులు పంటలు ఎండి తీవ్రంగా నష్టపోయి రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తున్నారన్నారు. 60ఏండ్లు ప్రజలు అధికారమిస్తే ఒరగబెట్టిందేమీ లేదని, ఇప్పుడొచ్చి గ్యారెంటీ లేని ఆరు గ్యారెంటీలంటూ ప్రజలను మరోసారి మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో వచ్చి రాజకీయాలు చేస్తారని, 30 రోజులైతే ఎవరూ కనిపించరన్నారు. నిరంతరం ప్రజల మధ్య ఉండి, ప్రజల సమస్య కోసం పని చేస్తామని తెలిపారు. మీలో ఒకడిగా సేవ చేసి పాలమూరు ప్రజల రుణం తీర్చుకుంటానని చెప్పారు.

గత పాలకుల హయాంలో వారానికి ఒకసారి వచ్చే తాగు నీటి కోసం తెల్లవార్లు బిందెలు క్యూలైన్లో పెట్టి పడిన బాధలు అనేకమున్నాయన్నారు. నేడు మిషన్ భగీరథతో నట్టింట్లోకి స్వచ్ఛమైన తాగునీరు తెచ్చి నీటి గోస తీర్చామన్నారు. పింఛన్లు, రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత కరెంటు ఇలా ప్రజలు అడగకపోయినా అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. మహబూబ్‌నగర్ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దామని, రోడ్లు విస్తరించామని, మళ్లీ గెలిచిన తర్వాత తిమ్మానిపల్లి, దొడ్డలోనిపల్లికి వచ్చి మరిన్ని అభివృద్ధి పనులు చేసుకుందామన్నారు. అ నంతరం 16వ వార్డు పరిధిలోని బోయపల్లి, బోయపల్లితండాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, కౌన్సిలర్లు రోజా, జంగమ్మ, మోతిలాల్, నాయకులు పాపరాయుడు, వెంకటేశ్, నాగరాజు పాల్గొన్నారు.

**లక్ష మెజార్టీ సాధించాలి..**

మహబూబ్‌నగర్ అర్బన్, అక్టోబర్ 29 : రాబోయే 30 రోజులను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేసి లక్ష ఓట్ల మెజార్టీ సాధించేలా కృషి చేయాలని ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సూచించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీజేపీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎంఏ నయీం, నాయకులు ఖయ్యూం, షెబాజ్, ఉబైద్, ఖలీం, 30వ వార్డు న్యూమోతినగర్‌కు చెందిన బీజేపీ మాజీ కౌన్సిలర్ మధుమోహన్, ఎస్టీ ప్రైవేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకుడు క్రాంతివీర్, విజయలక్ష్మి, భవ్య, కావ్య, దివ్య, నవీన్‌కుమార్, ప్రేమ్‌కుమార్, రాజ్‌కుమార్‌తోపాటు 50మంది మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. అలాగే.. న్యూటౌన్ బీఆర్‌ఎస్ కార్యాలయంలో మాల మహానాడు ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాఘవేందర్, పట్టణ అధ్యక్షుడు శివకుమార్, వెంకటేశ్, బాలకృష్ణయ్య, మున్నయ్య, గోవింద్, పవన్, సంతోషిని, కళావతి, అంజలి, ప్రియాంక, అనసూయ, పల్లవితోపాటు 100మంది మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వీరికి మంత్రి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, గొర్రెల పెంపకదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు శాంతన్నయాదవ్, కౌన్సిలర్ నర్సింహులు, శ్రీనివాసులు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు మంత్రి నర్సింహయ్య తదితరులు పాల్గొన్నారు.

**చేనేతకు ప్రభుత్వం చేయూత..**

చేనేతకు ప్రభుత్వం అన్నివిధాలుగా అండగా నిలిచిందని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని అయ్యప్పకొండపై ఉన్న గిరిజన భవనంలో ఏర్పాటు చేసిన పద్మశాలీల మేళాకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పద్మశాలీ సామాజిక వర్గాన్ని సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడే ప్రత్యేకంగా గుర్తించి, అభివృద్ధికి అధిక ప్రాధాన్యతను ఇచ్చినట్లు గుర్తుచేశారు. చేనేత మిత్ర, బీమా, త్రిఫ్ట్ ఫండ్‌తో ఎంతో భరోసా కల్పించారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, కౌన్సిలర్లు రవికిషన్‌రెడ్డి, తిరుమల రోజా, రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు ప్రభాకర్‌రావు, స్వామి, జగన్నాథం, బాలరాజు, శ్రీకాంత్, శివశంకర్, జ్ఞానేశ్వర్, జగదీశ్ పాల్గొన్నారు.

# యువత చూపు బీఆర్‌ఎస్ వైపే..

- అభివృద్ధికి ఆకర్షితులై గులాబీ గూటికి
- జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన పాతబజార్ ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

జడ్చర్ల టౌన్, అక్టోబర్ 29 : బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు అందాయని జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారన్నారు. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని పాతబజార్‌కు చెందిన 50మంది యువకులు ఆదివారం జడ్చర్లలోని ఎమ్మెల్యే స్వగృహంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. అలాగే మిడ్జిల్ మండలం మసిగుండ్లపల్లికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. పదేండ్లలో జడ్చర్ల నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువకులందరూ బీఆర్‌ఎస్ పార్టీ వైపు చూస్తున్నారని చెప్పారు.

# 30 రోజులు కష్టపడి పనిచేయాలి

- అన్నివర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి
- నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి
- బీఆర్‌ఎస్‌లోకి కాంగ్రెస్ నాయకులు

దామరగిద్ద, అక్టోబర్ 29 : పదేండ్లలో చేసిన అభివృద్ధిని ప్రజలు గమనించి మరోసారి బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పాంహౌస్‌లో ఏర్పాటు చేసిన బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. రాబోయే 30 రోజులు కష్టపడి పనిచేసి అభివృద్ధిని ప్రతిఒక్కరికీ వివరించాలన్నారు. చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమ పథకాల గురించి ఇంటింటికీ తిరిగి తెలపాలని కోరారు. అనంతరం ధన్వాడ మండలం కాంగ్రెస్ పార్టీకి చెందని 40 మంది యువకులు ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. అన్నివర్గాల సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని, చేపట్టిన అభివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బక్క నర్సప్ప, రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ భీమయ్యగౌడ్, పీఏసీసీఎస్ అధ్యక్షుడు ఈదప్ప, వైస్ ఎంపీపీ దామోదర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ భీంరెడ్డి, నాయకులు చంద్రకాంత్, పటేల్ బసంత్‌రాజ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను నమ్మితే కష్టకాలమే

- పదేండ్లల్లోనే అరవై ఏండ్ల ప్రగతి..
- దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి
- గులాబీ పార్టీలో చేరిన కాంగ్రెస్ నేతలు



కాంగ్రెస్, బీజేపీ నాయకులకు కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

మూసాపేట(అడ్డాకుల), అక్టోబర్ 29 : అభివృద్ధి వ్యతిరేకి కాంగ్రెస్ పార్టీయేనని వారిని నమ్మితే నట్టేట ముంచడం ఖాయమని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో అడ్డాకుల మండలంలోని తిమ్మాయిపల్లి తండా కొడావత్, మెగావత్ కాలనీలకు చెందిన 100మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అడ్డాకుల జెడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే ఆల గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమ పరిపాలన అందిస్తున్నారన్నారు. ఇందుకు నిదర్శనం 60ఏండ్ల అభివృద్ధిని కేవలం పదేండ్లలో చేసి చూపట్టడమేనన్నారు. తెలంగాణలో మూడోసారి కూడా బీఆర్‌ఎస్ ప్రభుత్వమే ఏర్పాటవుతుందని దీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ యూత్ కమిటీ అధ్యక్షుడు అశోక్‌కుమార్, నాయకులు వెంకటేశ్‌నాయక్, రాజునాయక్, సూర్యానాయక్, యాదగిరినాయక్, జానునాయక్, పెంటా, మెగావత్, గోవిందు, రామచంద్రి, రాజు తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్, బీజేపీ నాయకుల చేరిక..**

భూత్పూర్, అక్టోబర్ 29 : మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డుకు చెందిన కాంగ్రెస్, బీజేపీ యువకులు 35మంది ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో ఆదివారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో ఆశన్న, నవీన్, యాదయ్య, రామస్వామి, మహేశ్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో ముడా డైరెక్టర్ సాయిలు, కౌన్సిలర్ రామకృష్ణ, కో ఆప్షన్ సభ్యుడు అజీజ్, పట్టణాధ్యక్షుడు బాలస్వామి, బీఆర్‌ఎస్ నాయకులు వెంకటేశ్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి
- ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం
- సీఎం సభా స్థలి పరిశీలన



సీఎం సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చిట్టెం

మాగనూర్, అక్టోబర్ 29 : పదేండ్లలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉన్నదని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మండల స్థాయి బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మక్తల్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి ఆంజనేయులుగౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వచ్చిపోయే వాళ్లను ప్రజలు నమ్మరని, బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధికి ఇంటింటికీ వెళ్లి వివరించాలని కోరారు. సమావేశంలో రైతుబంధు సమితి సభ్యురాలు సుచరిత, మాగనూర్ బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఎల్లారెడ్డి, జెడ్పీటీసీ వెంకటయ్య, సింగిల్ విండో చైర్మన్ వెంకట్‌రెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు అశోక్‌గౌడ్, రైతు సమన్వయ సమితి సభ్యుడు మధుసూదన్‌రెడ్డి, నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**సీఎం సభకు పకడ్బందీ ఏర్పాట్లు..**

మక్తల్ టౌన్, అక్టోబర్ 29 : అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా నవంబర్ 6వ తేదీన మక్తల్‌లో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ వస్తున్న నేపథ్యంలో ఏర్పాట్లను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని కొత్తగార్లపల్లి రోడ్డు శివారులో ఏర్పాటు చేస్తున్న బహిరంగసభ ఏర్పాట్లను ఎమ్మెల్యే ఆదివారం పరిశీలించారు.